క్లుప్తంగా

అభయాంజనేయస్వామికి ప్రత్యేక పూజలు



ఆర్.జంబులదిన్నె అభయాంజనేయ స్వామి ఆలయంలో భజనలు చేస్తున్న భక్తులు

ఉయ్యాలవాడ: ఆషాఢ మాసం త్రయోదశిని పురస్కరించుకుని మంగళవారం మండలంలోని ఆర్.జంబులదిన్నె గ్రామంలో అభయాంజనేయస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారిని ప్రత్యేకంగా అలంకరణ చేసి పంచామృతాభిషేకం, కుంకుమ, సింధూర అర్చనలు, ఆకుపూజలు భక్తులు చేపట్టారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా ఏర్పాటు చేసిన భజనలు భక్తులను ఎంతో ఆకట్టుకున్నాయి. అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు

యర్రగుంట్ల డాక్టర్‌పై విచారణ



మాట్లాడుతున్న జిల్లా అధికారి

శిరివెళ్ల: యర్రగుంట్ల పీహెచ్‌సీ డాక్టర్ షబ్బీర్ అలీపై ఫిర్యాదులు రావడంతో మంగళవారం జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ సుదర్శన్ విచారణ చేపట్టారు. డాక్టర్ సేవలు బాగా లేవని వైద్య సిబ్బందితో పాటు గ్రామ మాజీ సర్పంచు కమతం పుల్లారెడ్డి, నీటి సంఘం అధ్యక్షుడు కమతం లక్ష్మీరెడ్డి, ఎంపీటీసీ జయరామిరెడ్డి, నాగేశ్వరరావు విచారణ అధికారి దృష్టికి తీసుకెళ్లారు. ఈ విచారణ నివేదికను డీఎం అండ్‌హెచ్‌ఓకు అందజేస్తానని ఆయన వెల్లడించారు. అనంతరం ఆశా డే కార్యక్రమంలో పాల్గొని వ్యాధులపై సిబ్బందికి సూచనలు, సలహాలు ఇచ్చారు.

సచివాలయ ఉద్యోగులకు సన్మానం

ఉయ్యాలవాడ : మండలంలోని తుడుమలదిన్నె గ్రామ సచివాలయంలో విధులు నిర్వహిస్తూ బదిలీపై వెళ్తున్న ఆరుగురు సిబ్బందిని మంగళవారం గ్రామ సర్పంచ్ మాబు షరీఫ్, గ్రామ పెద్దలు పేరెడ్డి మోహన్‌రెడ్డి, పేరెడ్డి శివరామిరెడ్డి, గోపాల్‌రెడ్డి, శోభారాణి, పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు పూలమాల వేసి శాలువ కప్పి సన్మానించారు. సచివాలయంలో విధులు నిర్వహిస్తున్న వీఆర్‌ఓ దస్తగిరి బాబు పేరాయిపల్లెకు, డిజిటల్ అసిస్టెంట్ మౌలాలి సంజామల మండలం కానాలకు, వెల్ఫేర్ అసిస్టెంటు మంజుల, సర్వేయర్ శశికళ ఉయ్యాలవాడ సచివాలయానికి, గ్రామ వ్యవసాయ సహాయకురాలు రియాజిన్ కోసిగి మండలం కందుకూరు, వెటర్నరీ సహాయకురాలు చౌడేశ్వరమ్మ హరివరం గ్రామానికి బదిలీపై వెళ్లారు.

క్రైస్తవుల రక్షణకు చట్టం తీసుకురావాలి

నంద్యాల(న్యూటౌన్): క్రైస్తవుల రక్షణ కోసం ప్రత్యేక చట్టం తీసుకురావాలని గుంటూరు జిల్లా క్రైస్తవ సేవా సంఘం సీసీఎస్ జాతీయ అధ్యక్షుడు బ్రదర్ మల్లెల రాజు అన్నారు. బుధవారం స్థానిక స్థానిక వైఎస్సార్‌నగర్ చర్చిలో క్రిస్టియన్ జేఏసీ సెంటర్ ఆఫీస్‌లో సమావేశం జరిగింది. పాస్టర్ జానయ్య మన్యం మాట్లాడుతూ పాస్టర్ ప్రవీణ్ పగడాల మరణంపై అనుమానాలున్నాయన్నారు. న్యాయం కోసం ఆగస్టు 9వ తేదీ ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద నిర్వహించే ధర్నాకు క్రైస్తవులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో పాస్టర్లు పాల్ కిశోర్, హోసన్న, రవి, తదితరులు పాల్గొన్నారు.

సారె సమర్పణ

నంద్యాల(వ్యవసాయం): పట్టణంలోని జగజ్జననీ నగర్‌లో వెలసిన జగజ్జననీ మాతకు ఆషాఢ మాసోత్సవాన్ని పురస్కరించుకొని సారె సమర్పించేందుకు వివిధ ప్రాంతాల నుంచి భక్తులు తరలివస్తున్నారు. ఊరేగింపుగా ఆలయానికి చేరుకొని ప్రదక్షిణలు నిర్వహించి మొక్కులు చెల్లించుకుంటున్నారు. భక్తులకు అర్చకులు మహామంగళ హారతులు ఇచ్చి తీర్థప్రసాదాలు అందజేశారు. దుర్గా ఫ్రెండ్స్ యూనిట్ సభ్యులు అన్నప్రసాదం ఏర్పాటు చేశారు.అలాగే కోటా వీధిలో వెలసిన అన్నపూర్ణాదేవి, రమాదేవి అమ్మవార్లకు ఆలయ చైర్మన్ యాడికి శ్రీదేవి ఆధ్వర్యంలో సారె సమర్పించారు.

కుందూకు జలకళ



క్రిష్టిపాడు వద్ద ఉధృతంగా ప్రవహిస్తున్న కుందూనది

దొర్నిపాడు:జలాశయాల గేట్లు ఎత్తడంతో కుందూనది ఉధృతంగా ప్రవహిస్తుంది. నిన్నటి వరకు అడుగంటిన కుందూ తెల్లారేసరికి నిండుగా ప్రవహిస్తుండంతో మండలంలోని క్రిష్టిపాడు వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రైతులు వరినారు జల్లేందుకు సిద్ధం అవుతున్నారు. వంతెన వద్ద సుమారు 8 ఎడుగుల ఎత్తులో నీరు పారుతుంది.



విద్యార్థులకు పుస్తకాలు, దుస్తులు అందజేస్తున్న వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు అమీర్‌బాషా



వైఎస్సార్‌సీపీ లీగల్‌సెల్ ఆధ్వర్యంలో రక్తదానం చేస్తున్న న్యాయవాదులు



నంది రైతు సమాఖ్య ఆధ్వర్యంలో వైఎస్సార్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం



గోస్పాడు మండలం పసరుపాడులో వైఎస్సార్ జయంతి వేడుకలు



కానాలలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

ఊరూరా పండుగలా..

- ఘనంగా వైఎస్సార్ జయంతి వేడుకలు
- మహానేతకు ఘన నివాళులర్పించిన వైఎస్సార్‌సీపీ శ్రేణులు
- నంద్యాల, ఆళ్లగడ్డలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహణ

మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలు ఊరూరా పండుగలా జరిగాయి. మంగళవారం ఉదయమే వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు దివంగత వైఎస్సార్‌కు ఘన నివాళులర్పించారు.పలువురు కేక్‌లు కట్ చేసి పంపిణీ చేయగా..మరికొందరు సేవా కార్యక్రమాలు నిర్వహించి అభిమానం చాటుకున్నారు. ముఖ్యమంత్రిగా వైఎస్సార్ అందించిన పాలన చిరస్మరణీయమని, ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని వైఎస్సార్‌సీపీ నాయకులు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.



వైఎస్సార్‌కు నివాళులర్పిస్తున్న మాజీ ఎంపీ పోచా, మాజీ ఎమ్మెల్యే శిల్పారవి, ఎమ్మెల్సీ ఇసాక్‌బాషా, నాయకులు

నంద్యాల/(అర్బన్)/(వ్యవసాయం)/గోస్పాడు: నంద్యాలపట్టణంలోని శ్రీనివాససెంటర్, సాయిబాబా నగర్, వై జంక్షన్ వద్ద ఉన్న వైఎస్సార్ విగ్రహాలకు మాజీ ఎంపీ పోచాబ్రహ్మానందరెడ్డి, మాజీ ఎమ్మెల్యే శిల్పారవి, ఎమ్మెల్సీ ఇసాక్‌బాషాలు వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి మాట్లాడారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పేద ప్రజల గుండె చప్పుడు అని కొనియాడారు. నేడు వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి తండ్రి వైఎస్సార్ అడుగుజాడల్లో నడుస్తూ రాష్ట్ర అభివృద్ధికి, పేదల సంక్షేమానికి కృషి చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ మాబున్నిసా, ఎంపీపీ శెట్టి ప్రభాకర్, వైఎస్సార్‌సీపీ జిల్లా విభాగం నాయకులు, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

- నంద్యాల మండలం కానాల గ్రామంలో వైఎస్సార్‌సీపీ నాయకులు వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు జగదీశ్వరరెడ్డి, ఎంపీటీసీ రంగారావు, తదితరులు పాల్గొన్నారు.
- నందిరైతు సమాఖ్య ఆధ్వర్యంలో వైఎస్సార్ జయంతి కార్యక్రమం నిర్వహించారు. వైఎస్సార్ రైతులకు చేసిన సేవలను రైతు సంఘం నాయకులు కొనియాడారు. కార్యక్రమంలో రైతు సమాఖ్య నాయకులు కృష్ణారెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, కొండామోహన్‌రెడ్డి, కైలాసనాథరెడ్డి, జయరామిరెడ్డి, హరినాథరెడ్డి, డాక్టర్ కిశోర్‌కుమార్, రఫీ పాల్గొన్నారు.
- నంద్యాల మండలంలోని పలు గ్రామాల్లో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి వేడుకలు పెద్ద ఎత్తున నిర్వహించారు. కానాల, అయ్యలూరు, చాబోలు, పెద్దకొట్టాల, పోలూరు, పాండురంగాపురం గ్రామాల్లోని వైఎస్సార్‌సీపీ నాయకులు వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి మహానేత అందించిన సేవలను కొనియాడారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీటీసీ రంగారావు, నాయకులు జగదీశ్వరరెడ్డి, దూదేకుల కాశీం, నాగన్న, అల్లూరయ్య, తదితరులు పాల్గొన్నారు.
- కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దివంగత మహానేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి కార్యక్రమం నిర్వహించారు. పట్టణ అధ్యక్షుడు చింతలయ్య మాట్లాడుతూ వైఎస్సార్ బడుగు బలహీన వర్గాలకు చేసిన మేలును గుర్తు చేశారు. కార్యక్రమంలో నాయకులు ఎస్‌వైడీ ప్రసాద్, రఫీ, బాలయ్య, ఆనందరావు, చాంద్, బాలకృష్ణ పాల్గొన్నారు.
- గోస్పాడు మండలంలోని పసురపాడు గ్రామంలో వైఎస్సార్‌సీపీ నాయకులు మహానేతకు నివాళులర్పించి కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు ఆళ్లగడ్డ భక్తవత్సల రెడ్డి, సర్పంచ్ గడ్డం లలితమ్మ, నాయకులు గడ్డం ప్రసాద్ యాదవ్, భీమలింగేశ్వర్‌రెడ్డి, చిన్న వెంకటసుబ్బారెడ్డి, అమరలింగేశ్వరరెడ్డి, త్రిలింగేశ్వరరెడ్డి, చిన్నపాపులయ్య తదితరులు పాల్గొన్నారు.
- పరివర్తన లైఫ్ సెంటర్‌లో వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు దాల్‌మిల్ అమీర్‌బాషా, వైఎస్సార్‌సీపీ నాయకుడు కిరణ్‌కుమార్, సస్యకేబుల్ టీవీ ఎడిటర్ చల్లా మధు ఆధ్వర్యంలో విద్యార్థులకు పుస్తకాలు, దుస్తులు పంపిణీ చేశారు. అనంతరం వారి ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించారు.

చాగలమర్రి: మండల కేంద్రమైన చాగలమర్రిలోని పెద్దమకానం వద్ద వైఎస్సార్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ సేవలను ఎంపీపీ వీరభద్రుడు, ఉప సర్పంచ్ షేక్ మహమ్మద్ సోహెల్ కొనియాడారు. అలాగే మండలంలోని ముత్యాలపాడు గ్రామంలో మండల ప్రధాన కార్యదర్శి శేషు రమేష్ ఆధ్వర్యంలో వైఎస్సార్ జయంతి నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో వైస్ ఎంపీపీ ముల్లా రఫీ, జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షుడు షేక్ షబ్బీర్, నాయకుడు చక్రం ముల్లా షబ్బీర్ ఆహ్మద్, సింగిల్ విండో అధ్యక్షుడు దస్తగిరి, రాష్ట్ర సేవాదళ్ కార్యదర్శి వెంకటరమణ, పార్టీ మండల ఉపాధ్యక్షుడు ముల్లా ఖాదర్ బాషా, ప్రచార కార్యదర్శి పెయింటర్ రఫీ, పార్టీ మండల కార్యదర్శి రామిశెట్టి శ్రీనివాసులు, ఎంపీటీసీలు లక్ష్మీరెడ్డి, ఫయాజ్, గౌస్‌పీర్, రమణారెడ్డి వార్డు మెంబర్లు డి.మన్సూర్, బురాందీన్, షరీఫ్, గేట్ల మాబు, మాబుసున్న, శ్రీనివాసులు గౌడ్ పాల్గొన్నారు.

రక్తదానం చేసిన న్యాయవాదులు

నంద్యాల (వ్యవసాయం): వైఎస్సార్‌సీపీ లీగల్‌సెల్ నంద్యాల అధ్యక్షుడు ప్రతాపరెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్ జయంతిని పురస్కరించుకుని నంద్యాల బ్లడ్ బ్యాంక్‌లో న్యాయవాదులు రక్తదానం చేశారు. అతిథిగా మాజీ ఎమ్మెల్యే శిల్పారవిచంద్రకిశోర్‌రెడ్డి హాజరై రక్తదానం చేసిన న్యాయవాదులను అభినందించారు. పార్టీ లీగల్‌సెల్ జిల్లా అధ్యక్షుడు రామసుబ్బయ్య, పార్టీ రాష్ట్ర కార్యదర్శి పెద్దిశ్రీనివాసులు, నాయకులు సుబ్బయ్య, మాధవరెడ్డి, వివేకానందరెడ్డి, అంబేడ్కర్, శ్రీనివాసులురెడ్డి, అల్లాబకాస్, తిరుపతి పాల్గొన్నారు.

ఉయ్యాలవాడ : మండలకేంద్రంలో ఉయ్యాలవాడలోని స్థానిక పోలీస్ స్టేషన్ సమీపంలో ఉన్న వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి వైఎస్‌ఆర్‌సీపీ మండల కన్వీనర్ బుడ్డా చంద్రమోహన్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు గజ్జెల క్రిష్టారెడ్డి, నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎంపీటీసీ సభ్యులు గగ్గెర వెంకటేశ్వర్లు, ముస్లిం మైనారిటీ నాయకులు లాలమ్మగారి నడిపి దస్తగిరి, దండు మహమ్మద్, బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు బండారు వేణు, ఆలయాల మాజీ ధర్మకర్త ఖాతా దస్తగిరిరెడ్డి, నాయకులు పల్లె వెంకటసుబ్బారెడ్డి, బుడ్డా ఈశ్వరరెడ్డి, ముసాని శివానందరెడ్డి పాల్గొన్నారు. అలాగే అల్లూరు గ్రామంలో అరికట్ల శివరామక్రిష్ణారెడ్డి, కూలూరు రామక్రిష్ణారెడ్డి, పెమ్మిరెడ్డి ఎర్రారెడ్డి ఆధ్వర్యంలో, హరివరంలో పల్లె మహేశ్వరరెడ్డి, ఎర్రి శ్రీనివాసరెడ్డిలు ఆధ్వర్యంలో, మాయలూరులో రేనాటి నరసింహారెడ్డి, బుజ్జి, సుబ్బరాయుడుల ఆధ్వర్యంలో వైఎస్‌ఆర్ జయంతి కార్యక్రమాలు నిర్వహించారు.



వైఎస్సార్‌సీపీ కార్యకర్తలకు కేక్ తినిపిస్తున్న ఉప సర్పంచ్ షేక్ మహమ్మద్ సోహెల్



దొర్నిపాడులో వైఎస్సార్ విగ్రహం వద్ద కేక్ కట్ చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

పేదల గుండెచప్పుడు వైఎస్సార్

ఆళ్లగడ్డ: పేద ప్రజల గుండెచప్పుడు డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి అని మాజీ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి అన్నారు. వైఎస్సార్ జయంతిని పురస్కరించుకుని ఆళ్లగడ్డ పట్టణంలోని పార్టీ కార్యాలయం నుంచి నాలుగు రోడ్ల కూడలిలోని వైఎస్సార్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. అక్కడ మహానేత విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ నాడు వైఎస్సార్ తీసుకున్న నిర్ణయాలతోనే రాయలసీమ సస్యశ్యామలంగా మారుతోందన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు భూమా కిషోర్‌రెడ్డి, కూలూరు నరసింహారెడ్డి, గొట్లూరు సుధాకర్‌రెడ్డి, కేకే రెడ్డి తదితరులున్నారు

శిరివెళ్ల: దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలు మండలంలో ఊరూరా జరిగాయి. ఈ వేడుకల్లో వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు బి. అబ్దుల్ సలాం, ఎంపీపీ నాయక్ వసీం, మండల అధ్యక్షుడు ఇందూరి ప్రతాపరెడ్డి, ఉపాధ్యక్షుడు వంకదార సుబ్బసత్యనారాయణశ్రేష్టి, మండల ఉపాధ్యక్షురాలు చీమల అనూష, సర్పంచులు సాలమ్మ, మరియమ్మ, మందాల రాధిక, మేర్వ చిన్న నరసింహ్మరెడ్డి, జింకల నాగన్న, రఘునాథరెడ్డి, ప్రసాదరెడ్డి, దూదేకుల ఉశేనిబీ, పెద్ది రమణయ్య, నరహరి, తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

- **దొర్నిపాడు:** దొర్నిపాడులో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు మహానేత జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహం వద్ద కేక్ కట్ చేసి సేవలను కొనియాడారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బత్తుల నాగేశ్వరరావు, సహకారం సంఘం మాజీ అధ్యక్షుడు భూమా చెంచిరెడ్డి, మనోహర్‌రెడ్డి, విష్ణు, బత్తుల క్రిష్ణయ్య, శ్రీనివాసరెడ్డి, గోపాల్ పాల్గొన్నారు.
- **రుద్రవరం:** మండలకేంద్రం రుద్రవరంలోని అమ్మవారిశాల సెంటర్‌లో వైఎస్సార్‌సీపీ నాయకులు వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి కేక్‌కట్‌చేశారు. రుద్రవరం మాజీ జెడ్పీటీసీ నరసింహరావు, ఎంపీపీ బాలస్వామి, సాగునీటి సంఘం మాజీ అధ్యక్షుడు కొల్లంపుల్లయ్య, నాయకులు చిన్ననాగన్న, కేసీ నరసింహులు, నంబర్‌వన్ ఉసేని, బండారు పెద్దన్న, ఖాదర్‌బాషా, బషీర్, మాబుహుసేన్, బాలన్న, శివరామయ్య, వెంకటచంద్రుడు పాల్గొన్నారు.



వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే బిజేంద్రారెడ్డి



శిరివెళ్ల పార్టీ కార్యాలయంలో..



ఉయ్యాలవాడలో కేక్ కట్ చేస్తూ..

ప్రకృతి వ్యవసాయం లాభదాయకం

ఉయ్యాలవాడ : ప్రకృతి వ్యవసాయం రైతులకు లాభదాయకమని మండల వ్యవసాయాధికారి శ్రీనివాసులురెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని బోడెమ్మనూరు, పెద్దయమ్మనూరు గ్రామాల్లో రైతు సేవా కేంద్రాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు జీవామృతం, ఘనామృతం తయారీ విధానంపై అవగాహన కల్పించారు. ప్రస్తుతం రైతులు అధిక శాతం రసాయనిక ఎరువులు వినియోగిస్తున్నారని దీంతో పెట్టుబడులు అధికమవుతున్నాయన్నారు. కార్యక్రమంలో ఏఈఓ రాణెమ్మ, గ్రామ వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.



రైతులకు సూచనలిస్తున్న ఏఓ శ్రీనివాసులురెడ్డి

సాగు హక్కు పత్రాలు పొందాలి

నంద్యాల(అర్బన్): ప్రభుత్వ పథకాలు అందాలంటే కౌలు రైతులు సాగు హక్కు పత్రాలు కలిగి ఉండాలని, ఏడీఏ అంజనేయ తెలిపారు. పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా మండలంలోని చాపిరేవుల, పాండురంగాపురం గ్రామాల్లో రైతులతో సమావేశాలు నిర్వహించి మాట్లాడారు. మొక్కజొన్న పంట సాగు విస్తీర్ణం ఈ ఏడాది పెరిగిందని చెప్పారు.

చాగలమర్రి: మొక్కజొన్న పంట సాగులో సమగ్ర కలుపు నివారణ, ఎరువుల యాజమాన్యం పద్ధతులు పాటిస్తే అధిక పంట దిగుబడి పొందేందుకు వీలుంటుందని ఏఓ రంగనేతాజి సూచించారు. నేలంపాడు గ్రామంలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించి మాట్లాడారు.

పంటలకు బీమా చేయించుకోవాలి

గోస్పాడు: సాగు చేసిన పంటలకు బీమా చేయించుకోవాలని ఆళ్లగడ్డ డివిజన్ ఏడీఏ విజయశేఖర్ రైతులకు సూచించారు. జూలేపల్లె గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించి మాట్లాడారు. మినుము పైరులో వచ్చే తెగుళ్లు, నివారణ చర్యలను రైతులకు వివరించారు. కార్యక్రమంలో వ్యవసాయాధికారి స్వప్నికారెడ్డి పాల్గొన్నారు.

ప్రజావ్యతిరేక విధానాలపై ఉద్యమిద్దాం



సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు రామచంద్రయ్య

నంద్యాల(న్యూటౌన్): కేంద్రంలో మోడీ ప్రభుత్వం, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజ, కార్మిక వ్యతిరేక విధానాలపై ఉద్యమిద్దామని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు రామచంద్రయ్య, కె.రామాంజనేయులు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మంగళవారం రామకృష్ణ డిగ్రీ కళాశాల ఆవరణలోని వివేకానంద ఆడిటోరియంలో సీపీఐ 17వ పట్టణ మహాసభను పట్టణ కార్యదర్శి ప్రసాద్ అధ్యక్షతన నిర్వహించారు.ముందుగా శ్రీనివాసనగర్ నుంచి వివేకానంద ఆడిటోరియం వరకు ర్యాలీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రంలో సూపర్ సిక్స్ పథకాలు అందించడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందన్నారు. అధికారంలోకి రాగానే నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పి మోసం చేశారన్నారు. చివరకు రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయన్నారు. రాష్ట్రంలో రెడ్‌బుక్ రాజ్యాంగం నడుపుతూ ప్రజలను భయాందోళనకు గురి చేస్తున్నారన్నారు. నంద్యాల పట్టణంలోని బాలాజీ కాంప్లెక్స్‌లో ఉన్న ప్రభుత్వ భూమిని ఆక్రమించుకోవడానికి అధికార పార్టీ నాయకులు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. కార్యక్రమంలో మాజీ ఏఐఎస్‌ఎఫ్ జాతీయ అధ్యక్షుడు మురళీధర్, సీపీఐ నాయకులు బాబాఫక్రుద్దీన్, సోమన్న, రంగనాయుడు, సంజీవులు, లక్ష్మీదేవి పాల్గొన్నారు.

ఎన్నికల హామీలను అమలు చేయాలి

నంద్యాల(న్యూటౌన్): చేతి వృత్తి దారులకు ఎన్నికల ముందు కూటమి నాయకులు అనేక హామీలు ఇచ్చారని వాటిని వెంటనే అమలు చేయాలని చేతి వృత్తి దారుల సమాఖ్య ఏపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు డిమాండ్ చేశారు. మంగళవారం హామీల అమలుకు నంద్యాల జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే పట్టణాల్లో రెండు సెంట్లు, గ్రామాల్లో మూడు సెంట్లు ఇళ్ల స్థలాలతో పాటు ఇంటి నిర్మాణానికి రూ.4లక్షలు ఇస్తామని హామీ ఇచ్చారన్నారు. అలాగే సూపర్‌సిక్స్ పథకాలు వర్తింపజేస్తామని చెప్పారన్నారు. ఏడాది గడిచినా అతీగతీ లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం వృత్తులను కొనసాగించడానికి సబ్సిడీ రుణాలు ఇవ్వడం లేదన్నారు. కార్యక్రమంలో చేతి వృత్తి దారుల జిల్లా సమాఖ్య నాయకులు బాలనరసింహులు, బాబాఫక్రుద్దీన్, సోమన్న, సంజీవులు, నాయీబ్రాహ్మణ, కళాకారుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు, ప్రజా నాట్యమండలి జిల్లా కార్యదర్శి శివయ్య, భాస్కర్ పాల్గొన్నారు.



కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహిస్తున్న దృశ్యం

ప్రోగ్రెస్ కార్డుల అందజేత

ఉయ్యాలవాడ : మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, జిల్లా పరిషత్, మోడల్‌స్కూల్ పాఠశాలల్లో విధులు నిర్వహిస్తున్న ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపల్ శ్రీనివాసులురెడ్డికి మండల విద్యాశాఖాధికారి -2 వీర ప్రతాప్‌రెడ్డి ప్రోగ్రెస్ కార్డులను మంగళవారం అందజేశారు. స్థానిక మోడల్‌స్కూల్‌లో ఏర్పాటు చేసిన ఉపాధ్యాయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వివిధ రకాల పరీక్షలలో విద్యార్థులు సాధించిన మార్కులను ప్రోగ్రెస్ కార్డులలో నమోదు చేసినట్లు తెలిపారు. దీని ద్వారా తల్లిదండ్రులకు కూడా తమ పిల్లల చదువు సామర్థ్యం తెలుసుకునేందుకు వీలవుతుందని చెప్పారు.

నేడు ఏపీ గ్రామీణ బ్యాంక్ ఉద్యోగుల సమ్మె

నంద్యాల(వ్యవసాయం): ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ ఆఫీసర్స్ యూనియన్, ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నేడు దేశవ్యాప్త సమ్మెలో ఉద్యోగులు పాల్గొంటున్నట్లు రీజినల్ సెక్రెటరీ గుడిపల్లి సుజిత్ తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వివిధ అంశాలపై ప్రభుత్వ తీరును నిరసిస్తూ చేపడుతున్న సమ్మెను విజయవంతం చేయాలని గ్రామీణ బ్యాంక్ ఉద్యోగులకు పిలుపునిచ్చారు.

సమ్మెను జయప్రదం చేయండి

గోస్పాడు: దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ మండల కార్యదర్శి చెన్నయ్య అన్నారు. మంగళవారం స్థానిక తహసీల్దార్ షేక్ మొహిద్దీన్, ఎంపీడీఓ అమానుల్లాను కలిసి వినతి పత్రాలు అందజేశారు.

పీఆర్సీ కమిషన్ ఏర్పాటు చేయాలి

నంద్యాల(న్యూటౌన్): ఉపాధ్యాయుల ఆర్థిక బకాయిలు వెంటనే చెల్లించాలని, పీఆర్సీ కమిషన్‌ను ఏర్పాటు చేయాలని పీఆర్టీయూ జిల్లా నాయకులు రాజశేఖర్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.

ఉద్యోగులకు బదిలీ సహజం

గోస్పాడు: ఉద్యోగులకు బదిలీలు సహజమేనని ఎంఈఓ అబ్దుల్ కరీం అన్నారు. జిల్లెల్ల ఎలిమెంటరీ పాఠశాలలో బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను మంగళవారం గ్రామస్తుల ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడారు. కార్యక్రమంలో క్లస్టర్ హెచ్‌ఎం శివ నాగేంద్రుడు పాల్గొన్నారు.

నీరు కలుషితం కానివ్వొద్దు

దొర్నిపాడు: ప్రస్తుతం సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున గ్రామాల్లో తాగునీరు కలుషితం కాకుండా చూసుకోవాలని ఈఓపీఆర్డీ శివప్రసాద్ సూచించారు. మంగళవారం ఆయన మండలంలోని క్రిష్టిపాడు గ్రామంలోని బోరు, ట్యాంకులు, మినరల్ వాటర్‌ను పరిశీలించి నమూనాలను సేకరించారు. అలాగే పారిశుద్ధ్యం లోపించకుండా చర్యలు తీసుకోవాలని సర్పంచ్ శివరామిరెడ్డి, గ్రామ పంచాయతీ కార్యదర్శి ఓబులేసుకు సూచించారు.

పండ్ల తోటల పెంపకానికి ప్రోత్సాహం

ఉయ్యాలవాడ : ఉపాధి హామీ పథకం కింద పండ్ల తోటలు సాగు చేసే రైతులకు ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తోందని ఎంపీడీఓ ఉమామహేశ్వరరావు తెలిపారు. మంగళవారం ఉయ్యాలవాడలో రైతు రఘునాథరెడ్డికి చెందిన పంట పొలంలో జెడ్పీటీసీ సభ్యురాలు కసాని పుణ్యలక్ష్మీదేవితో కలిసి ఉపాధి సిబ్బంది, వ్యవసాయ కూలీలు కొబ్బరి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ మండల పరిధిలో అల్లూరు, ఇంజేడు, సర్వాయిపల్లె, ఉయ్యాలవాడ, పెద్దయమ్మనూరు, ఆర్.జంబులదిన్నె గ్రామాల్లో 17.87 ఎకరాల్లో పండ్ల తోటలు సాగు చేస్తున్నట్లు పేర్కొన్నారు. మొదటి విడతగా 1,251 కొబ్బరి మొక్కలు ప్రభుత్వం సరఫరా చేసిందన్నారు. సాగుకు సంబంధించి ఉపాధి హామీ పథకం ద్వారా మూడు సంవత్సరాల పాటు మొక్కల సంరక్షణ కోసం ప్రభుత్వం వంద శాతం సబ్సిడీతో పండ్ల తోటల రకాలను బట్టి ఎకరాకు రూ. 1 లక్ష నుంచి రూ. 2లక్షల వరకు ఆర్థిక సహాయం అందిస్తుందన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు గగ్గెర వెంకటేశ్వర్లు, సర్పంచ్ మేకల ఓబులేస్ పాల్గొన్నారు.



దొర్నిపాడులో కొబ్బరి మొక్క నాటుతున్న జెడ్పీటీసీ, ఎంపీడీఓలు

కొబ్బరి చెట్లను సంరక్షించుకోవాలి

దొర్నిపాడు: ఉపాధి హామీ పథకం కింద రైతులకు వంద శాతం రాయితీతో కొబ్బరి చెట్లను ఇస్తున్నారని వాటిని జాగ్రత్తగా సంరక్షించుకోవాలని జెడ్పీటీసీ శకుంతల చెప్పారు. మంగళవారం మండలంలోని డబ్ల్యూగోవిందిన్నె, డబ్ల్యూకొత్తపల్లె, అర్జునాపురం, దొర్నిపాడు, అమ్మిరెడ్డినగరం, క్రిష్టిపాడులో గ్రామాల్లో 26 ఎకరాల్లో 594 కొబ్బరి చెట్లను నాటారు. రైతులంతా పొలాల గెట్లకు నాటుకొని పర్యావరణాన్ని కాపాడాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సావిత్రి, ఏపీఎం హనీఫా, గ్రామ సర్పంచి దేవమణి, టీఏ శ్రీనివాసులు, ఎఫ్ఏ ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

నంద్యాల(అర్బన్): పండ్ల తోటల పెంపకంతో రైతులకు అనే ప్రయోజనాలు ఉన్నాయని ఎంపీపీ ప్రభాకర్, ఎంపీడీఓ సుగుణశ్రీ తెలిపారు. ఎస్‌ఆర్‌ఈజీఎస్ పథకం కింద మంగళవారం మండలంలోని పాండురంగాపురం గ్రామానికి చెందిన నాగశేషుడు పొలంలో గుండెమల్లె, రవీంద్రారెడ్డి పొలంలో మునగపంట నాటే కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీఓ శివనాగజ్యోతి, కోర్స్ డైరెక్టర్ పరమేష్, నాగరాజు, ఏపీఓ గణేష్, అశోక్, జాన్సన్, తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన మొహర్రం వేడుకలు

చాగలమర్రి: చంద్ర దర్శనంతో ప్రారంభమైన మొహర్రం వేడుకలు మంగళవారం జియారత్ కార్యక్రమంతో ముగిశాయి. 10 రోజులుగా చాగలమర్రిలోని చిన్న మకానం వీధిలో కొలువు దీరిన లాల్‌స్వామికి భక్తులు ప్రత్యేక ఫాతెహాలు, మొక్కులు సమర్పించారు. మొహర్రం వేడుకల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా చర్యలు తీసుకున్న ఎస్‌ఐ సురేష్‌ను లాల్‌స్వామి కమిటీ తరఫున సన్మానించారు. కార్యక్రమంలో కమిటీ అధ్యక్షుడు చక్రం ముల్లా షబ్బీర్ అహమ్మద్, ఉపాధ్యక్షుడు ముల్లా ఇబ్రహీం, కోశాధికారి వైస్ ఎంపీపీ ముల్లా రఫీ, సంయుక్త కార్యదర్శి ముల్లా షఫీ, సభ్యులు పాల్గొన్నారు.

ప్రవక్త తలనీలాల ప్రదర్శన

మండల కేంద్రం చాగలమర్రిలోని జామీయా మస్జీద్ పక్కనే ఉన్న ఆసారే షరీఫ్‌లో భద్ర పరచిన ఇస్లాం మత ప్రవక్త హజ్రత్ మహమ్మద్ రసూల్ అల్లా సోల్లేల్లహు తల నీలాలను మంగళవారం ప్రదర్శించారు. మొహర్రం వేడుకల ముగింపును పురస్కరించుకుని ఈ కార్యక్రమం చేపట్టినట్లు నిర్వాహకులు సయ్యద్ లాలామియ్యా షా ఖాద్రీ తెలిపారు.



ప్రవక్త మహమ్మద్ రసూల్ అల్లా తలనీలాలు ప్రదర్శిస్తున్న హజ్రత్ లాలామియ్యా షా ఖాద్రీ

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండండి

శిరివెళ్ల: సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఫ్యామిలీ ఫిజీషియన్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ జగదీష్ చంద్రారెడ్డి సూచించారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య వైద్య కేంద్రంలో డెంగీ వ్యతిరేక మాసోత్సవ ర్యాలీ నిర్వహించారు. అంతకు ముందు ఆయన మాట్లాడుతూ ప్రతి ఏటా జూలైలో డెంగీ నివారణపై ప్రత్యేక కార్యక్రమం జరుగుతుందన్నారు. ప్రతి వారం నిర్వహించే డ్రైడే ఫ్రైడేను సమర్థవంతంగా నిర్వహిస్తే డెంగీని నియంత్రించవచ్చన్నారు. ప్రతి శుక్రవారం ఇంటిలోపల, బయట నీటి నిల్వలను తొలగించాలని ప్రజలకు సూచించారు. తొట్లు, డ్రమ్ములు, శుభ్ర చేసుకోవాలన్నారు. డెంగీ అంటు వ్యాధి అని, ఈ వ్యాధి లక్షణాలు, వ్యాప్తి, నివారణపై ప్రజలకు అవగాహన కల్పించనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో డాక్టర్లు ముఖేష్ కుమార్, ఆంజనేయులు, సీహెచ్‌ఓ రాంమోహన్‌రెడ్డి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.